ఆకాశవాణి, హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ : 21.7.2025 సమయం :1905 గంటలు

ముఖ్యాంశాలు

1. పలు అంశాలపై ప్రతిపక్ష సభ్యుల గందరగోళం మధ్య పార్లమెంట్ ఉభయ సభలు రేపటికి వాయిదా పడ్డాయి.
2. జస్టిస్ యశ్వంత్ వర్మను తొలగించాలని కోరుతూ పార్లమెంట్ సభ్యులు ఈరోజు లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకు వినతి పత్రం సమర్పించారు.
3. బంగ్లాదేశ్ లో బంగ్లాదేశ్ వైమానిక దళ శిక్షణా విమానం – మయిల్ స్టోన్ కాలేజ్ క్యాంపస్ లో కూలిపోవడంతో విమాన పైలెట్ తో సహా 19 మంది మరణించారు. వందమందికి పైగా గాయపడ్డారు.
4. తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ తో సహా ఉత్తర తమిళనాడులో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని, ఆ రాష్ట్రాలకు భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది.

HOUSE – ADJOURNED

పలు అంశాలపై ప్రతిపక్ష సభ్యుల గందరగోళం మధ్య పార్లమెంట్ ఉభయ సభలు రేపటికి వాయిదా పడ్డాయి. ఆపరేషన్ సిందూర్, తదితర అంశాలపై చర్చ చేపట్టాలని ప్రతిపక్ష సభ్యులు గందరగోళం సృష్టించడంతో లోక్ సభ రెండుసార్లు వాయిదా పడింది. అయితే మూడవ సారి సభ సమావేశమైనప్పుడు కాంగ్రెస్, డిఎమ్.కె, సమాజ్ వాది పార్టీ తదితర ప్రతిపక్ష సభ్యులు సభా వేదిక వద్దకు వెళ్ళి గందరగోళం సృష్టించారు. ఈ సమయంలో సభ ముందుగా నిర్ణయించిన ప్రకారం కార్యకలాపాలు ముగిసాక ఈ అంశంపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా వుందని సభాపతి ఓం బిర్లా తెలిపారు. అయినప్పటికీ సభలో గందరగోళం సద్దుమణగకపోవడంతో స్పీకర్ సభను రేపటికి వాయిదా వేశారు. అంతకుముందు ఉదయం సభ సమావేశమైనప్పుడు 12 గంటల వరకు వాయిదా పడింది. అనంతరం సభ సమావేశమైనప్పుడు కాంగ్రెస్, సమాజ్ వాది పార్టీ, డిఎమ్.కె. సభ్యులు సభా వేదిక వద్దకు దూసుకువెళ్ళి గందరగోళం సృష్టించారు. కాగా, ఆపరేషన్ సిందూర్ పై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా వుందని పార్లమెంట్ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు చెప్పారు.

(సౌండ్ బైట్ రిజిజు)

అంతకుముందు లోక్ సభలో పెహల్గాం ఉగ్రదాడి మృతులకు, అలాగే ఎయిర్ ఇండియా విమాన దుర్ఘటన మృతులకు నివాళులర్పించారు.

NSD

PAR - RAHUL GANDHI

పార్లమెంట్ లో ప్రతిపక్ష సభ్యులకు ప్రభుత్వం మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధి ఆరోపించారు. పార్లమెంట్ వెలుపల మాట్లాడుతూ

రాహుల్ గాంధి... సభలో కేవలం మంత్రులకు మాత్రమే మాట్లాడే అవకాశం ఇస్తున్నారని, ప్రతిపక్ష సభ్యులకు ఇవ్వడం లేదని అన్నారు.

(సౌండ్ బైట్ రాజీవ్ గాంధి)

ఎన్.ఎస్.డి.

PAR- RAJIV PRATAP RUDY

కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధి చేసిన ఆరోపణపై స్పందిస్తూ బిజెపి ఎంపి రాజీవ్ ప్రతాప్ రూడి ఈ ఆరోపణను ఖండించారు. పార్లమెంట్ వెలుపల ఆకాశవాణితో ప్రత్యేకంగా మాట్లాడుతూ రూడి... సభలో ఎవరికి ఎప్పుడు మాట్లాడే అవకాశం ఇచ్చే అధికారం లోక్ సభ స్పీకర్ కు వుంటుందని, ఈ విషయంలో రాహుల్ గాంధి రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు.

ఎన్.ఎస్.డి.

జస్టిస్ వర్మ

జస్టిస్ యశ్వంత్ వర్మను తొలగించాలని కోరుతూ పార్లమెంట్ సభ్యులు ఈరోజు లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకు ఒక వినతి పత్రం సమర్పించారు. రాజ్యాంగంలో 124, 217, 218 అధికరణాల కింద మొత్తం 145 మంది లోక్ సభ సభ్యులు జస్టిస్ వర్మపై ప్రతిపాదించిన అభిశంసన తీర్మానంపై సంతకాలు చేశారు. బిజెపి, కాంగ్రెస్, టిడిపి, జెడియు, జె.డి.ఎస్, జనసేన పార్టీ, ఏజిపి, శివసేన శిండేవర్గం, సిపిఎమ్ కి చెందిన ఎమ్.పీలు సంతకాలు చేశారు. బిజెపి ఎంపీలు అనురాగ్ సింగ్ ఠాకూర్, రవిశంకర్ ప్రసాద్, రాజీవ్ ప్రతాప్ రూఢి, కాంగ్రెస్ ఎంపి, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధి, ఎన్.సి.పి సభ్యురాలు సుప్రియా శూలే

మొదలైనవారు కూడా సంతకాలు చేసిన వారిలో వున్నారు. జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో పెద్ద మొత్తంలో నగదు బయటపడిన ఘటనపై పార్లమెంట్ దర్యాప్తు జరపనుంది.

ఎన్.ఎస్.డి.

RS-OATH & TRIBUTES

రాజ్యసభలో ఈరోజు ఇద్దరు కొత్త సభ్యులు, ముగ్గురు నామినేటెడ్ సభ్యుల చేత చైర్మన్ జగదీప్ ధన్కడ్ ప్రమాణ స్వీకారం చేయించారు. అస్సాం గణ పరిషద్ కి చెందిన బీరేంద్ర ప్రసాద్ బైశ్య, అస్సాంలో బిజెపికి చెందిన కానడ్ పురకాయస్థా ఇద్దరు ఎన్నికైన సభ్యులు. కాగా, డాక్టర్ మీనాక్షి జైన్, సి.సదానందన్ మాస్టర్, హర్షవర్ధన్ శృంగలా నామినేట్ అయిన సభ్యులు. ఇటీవల మరణించిన ఏడుగురు మాజీ సభ్యులకు కూడా రాజ్యసభ నివాళులర్పించింది.

NSD

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని Updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ airnews_hyd ని ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel కి సబ్ స్క్రైబ్ చేయండి.

VP- VISIT

ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ ఎల్లుండి రాజస్తాన్ లో పర్యటిస్తారు. ఈ పర్యటన సందర్భంగా కాన్ ఫెడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియాకు కొత్తగా ఎంపికైన కమిటీ సభ్యులతో జైపూర్ లోని రామ్ బాగ్ ప్యాలస్ లో ముచ్చటిస్తారు.

ఎన్.ఎస్.డి.

REV BANGLADESH-AIRCRAFT CRASH

బంగ్లాదేశ్ లో బంగ్లాదేశ్ వైమానిక దళ శిక్షణా విమానం – మయిల్ స్టోన్ కాలేజ్ క్యాంపస్ లో కూలిపోవడంతో విమాన పైలెట్ తో సహా 19 మంది మరణించారు, 100 మందికి పైగా గాయపడ్డారు. ఎయిర్ ఫోర్స్ ఎఫ్-7 విమానం ఈ మధ్యాహ్నం ఒంటి గంట 30 నిమిషాల ప్రాంతంలో కళాశాల భవనంపై కూలిపోయిందని మా ఆకాశవాణి ఢాకా ప్రతినిధి తెలియజేశారు. బంగ్లాదేశ్ సైనిక, అగ్నిమాపక సిబ్బంది సహాయ చర్యలు చేపట్టారు. నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ బర్న్స్ అండ్ ప్లాస్టిక్ సర్జరీలో అత్యవసర హాట్ లైన్ నెంబర్ ను ఏర్పాటు చేశారు. కాగా, బంగ్లాదేశ్ ప్రభుత్వం ఈ దుర్ఘటన నేపథ్యంలో ఒక రోజు సంతాప దినాన్ని ప్రకటించింది.

ఎన్.ఎస్.డి.

AAIB

అహ్మదాబాద్ లో కూలిపోయిన ఎయిర్ ఇండియా విమానం ఘటనపై విమాన ప్రమాద దర్యాప్తు బ్యూరో – AAIB పారదర్శకంగా దర్యాప్తు చేస్తోందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. సంబంధిత అంతర్జాతీయ నిపుణులు, ఇతర భాగస్వాములు అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం దర్యాప్తు సాగిస్తున్నట్లు తెలిపారు. రాజ్యసభలో ఈరోజు ఒక ప్రశ్నకు ఆయన సమాధానం చెబుతూ... ప్రాధమిక దర్యాప్తు ముగించి, సమర్పించడం జరిగిందని అన్నారు. నిజమేమిటో తెలుసుకోవడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, దర్యాప్తు మొత్తం పూర్తయితే వాస్తవం వెల్లడవుతుందని మంత్రి అన్నారు.

NSD

IMD RAINFALL ALERT

జమ్మూ, హిమాచల్ ప్రదేశ్ లలో ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ అక్కడ రెడ్ అలర్ట్ ప్రకటించింది. దక్షిణ ఒడిషా, ఝార్ఖండ్, ఛత్తీస్ ఘడ్ లలో కూడా భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించి, ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. IMD సీనియర్ శాస్త్రవేత్త ఆర్.కె.జానామణి మాట్లాడుతూ... ఉత్తర తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలో కూడా ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని,. అక్కడ ఆరెంజ్ అలర్ట్ ప్రకటించినట్లు చెప్పారు.

(బైట్ – జానామణి)

ఎన్.ఎస్.డి.

అడ్వైజరీ

తెలంగాణాలోని హైదరాబాద్ నగరంలో ఈ సాయంత్రం భారీ వర్షాలు, ఉరుములతో కూడిన జల్లులు పడతాయని హైదరాబాద్ నగర పోలీసులు హెచ్చరించారు. భారీ వర్షం కురిసేటప్పుడు ప్రజలు ఇళ్లలో వుండాలని, అనవసర ప్రయాణాలు చేయరాదని, వాహనదారులు జాగ్రత్తగా వాహనాలు నడపాలని, లోతట్టు ప్రాంతాలు, నీరు నిలిచి వుండే ప్రాంతాల నుంచి దూరంగా వుండాలని సూచించారు.

పిఎన్

EVE SQUASH CHAMPIONSHIPS

కైరోలో ఈరోజు ప్రారంభమైన ప్రపంచ జూనియర్ SQUASH CHAMPIONSHIPS లో భారత్ కు చెందిన అనహత్ సింగ్, ఆరాధ్య పోడ్వాల్, అనిక దూబే, నవ్య సుందరరాజన్, రుద్రసింగ్ మహిళల సింగిల్స్ 64వ రౌండ్ లోకి ప్రవేశించారు. కాగా, ఉన్నతి త్రిపాఠి మొదటి రౌండ్

మ్యాచ్ లో ఓడిపోయారు. ఈ ఛాంపియన్ షిప్స్ శనివారం వరకు ఆరు రోజులపాటు కొనసాగుతాయి.

ఎన్.ఎస్.డి.

**CLOSING**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి రేపు ఉదయం 7 గంటల 05 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

**<u>HOUSE ADJOURNED</u>**:Both houses of Parliament have been adjourned till tomorrow. Lok Sabha, adjourned amid ruckus by the opposition parties over the various issues. The opposition members were demanding immediate discussion on the Pahalgam terror attack and Operation Sindoor. As the House met after the third adjournment at 4 PM, opposition parties including Congress, DMK, Samajwadi Party and others started sloganeering. The Presiding Officer urged the protesting members to allow the House to function saying that the government is ready for discussion and the listed legislations should be taken up. As the noisy scene prevailed, the Chair adjourned the House till tomorrow. Earlier, the House witnessed three adjournments. When the House met after the first adjournment at 12 noon, the opposition members from Congress, SP, DMK and others continued with their sloganeering and trooped into the well. The Presiding Officer repeatedly appealed to the opposition members to take their seats and participate in the Zero Hour. Parliamentary Affairs Minister Kiren Rijiju said, the government is ready for discussion**. (Byte - Kiren Rijiju)** Earlier, the Lower House paid tributes to the victims of the Pahalgam terrorist attack and the people who lost their lives in the Air India AI-171 plane crash. NSD

PAR - RAHUL GANDHI

Leader of Opposition in the Lok Sabha, Rahul Gandhi has accused that the government is not allowing the opposition members to speak in the House. Speaking outside Parliament, he alleged that ministers are only allowed to speak in the House, but Opposition members are not allowed to speak.

PAR- RAJIV PRATAP RUDY

BJP MP Rajiv Pratap Rudy has rejected the allegation of Rahul Gandhi that he was not allowed to speak in the Lok Sabha. Speaking exclusively to Akashvani News outside parliament, he said it is the prerogative of Lok Sabha Speaker to decide who will speak when. He accused Mr Gandhi of doing politics.

**JUSTICE VERMA**: Members of Parliament today submitted a memorandum to the Lok Sabha Speaker Om Birla to remove Justice Yashwant Varma. A total of 145 Lok Sabha members have signed impeachment motion against Justice Verma under Articles 124, 217, and 218 of the Constitution. MPs from various parties, including from BJP, Congress, TDP, JDU, JD(S), Jan Sena Party, AGP, Shiv Sena (Shinde) and CPM signed the memorandum. The signatories of the memorandum include BJP MPs Anurag Singh Thakur, Ravi Shankar Prasad and Rajiv Pratap Rudy, Congress MP and Leader of the Opposition Rahul Gandhi and Supriya Sule of NCP-SCP among others. The parliament will inquire into the matter related to the recovery of cash at the residence of Justice Yashwant Varma.NSD 10

**RS-OATH & TRIBUTES:** Rajya Sabha Chairman Jagdeep Dhankhar today administered oath to two elected and three nominated Members of Upper House of Parliament. The two elected Members are Birendra Prasad Baishya of AGP and

Kanad Purkayastha of BJP from Assam. Nominated Members are Dr Meenakshi Jain, C Sadanandan Master and Harsh Vardhan Shringla. The Rajya Sabha also paid tributes to seven of its former Members who passed away recently. NSD 6

**VP- VISIT**

Vice-President Jagdeep Dhankhar will be on a one day visit to Jaipur, Rajasthan on Wednesday. During his visit, he will interact with the newly elected committee members of Confederation of Real Estate Developers' Association of India, Rajasthan at Rambagh Palace, Jaipur.

**REV BANGLADESH-AIRCRAFT CRASH**

**In Bangladesh, at least 19 people have died, including the pilot of the aircraft, and more than 100 injured** as a Bangladesh Air Force training jet crashes into Milestone College campus. Local media reported it quoting a National Burn Institute official Prof Md Saidur Rahman.

Our correspondent in Dhaka reported that a Bangladesh Air Force F7 aircraft crashed into a building of the College at around 1:30 pm. Bangladesh Army and fire service has began rescue operations.

An emergency hotline has been launched at the National Institute of Burn and Plastic Surgery, Dhaka following the aircraft crash. The hotline number is 01949-043697.

The Bangladesh government has declared a one-day state mourning following the incident.

**AAIB:** Union Civil Aviation Minister Ram Mohan Naidu has said that Aircraft Accident Investigation Bureau AAIB is carrying out investigation on the AI-171 plane crash in a transparent manner. Naidu said the process is being conducted strictly according to international standards, with the involvement of relevant international experts and stakeholders. Replying to supplementaries during Question Hour in Rajya Sabha today, the minister said, the initial phase of the investigation has been completed and a preliminary report has been submitted. The

Minister said, Government wants to stand by truth and that will only be revealed when the investigation is complete. NSD 9

**IMD RAINFALL ALERT**

India Meteorological Department (IMD) has issued a red alert for very heavy to extremely heavy rainfall in Jammu and Himachal Pradesh today. The Met Department has also issued an orange alert for heavy rainfall in South Odisha, Jharkhand, Chhattisgarh today. Talking to Akashvani News, senior IMD scientist RK Jenamani said, an orange alert for heavy rainfall has also been issued in North Tamil Nadu, Andhra Pradesh and Telangana today.

**(BYTE- JENAMANI in GNR MAIL)**

Meanwhile, in Delhi NCR, moderate rainfall with cloudy skies is expected to prevail during the day.

**ADVISORY:** The Hyderabad City Police has issued a weather alert warning of severe storms accompanied by heavy rainfall and intense thunderstorms across the city this evening. Authorities have urged citizens to stay indoors during heavy showers and avoid unnecessary travel. Motorists are advised to drive cautiously and steer clear of low-lying or waterlogged areas. The police requested residents to follow traffic advisories and cooperate with authorities during the inclement weather. For emergency assistance, citizens can dial 100 or 112. PN 7

**EVE SQUASH CHAMPIONSHIPS**

India's Anahat Singh, Aradhya Porwal, Anika Dubey, Navya Sundararajan and Rudra Singh have advanced to the Women's singles Round of 64 in World Junior Squash Championships which began today in Cairo. However, Unnati Tripathi lost her first round match.

The Championships, running for six days till Saturday will feature 234 of the world’s top under-19 players.